# C.P. Brown ACADEMY

Ref.No. TAF/CPBA / File-2 /685/09-10 Date: 30-11- 2009

**గౌరవనీయులైన శ్రీ/శ్రీమతి..................................................................గారికి,**

నమస్కారములు!

**తె**లుగుభాషా వికాసం కోసం తమవంతు కృషి చేసే సదుద్దేశ్యంతో ఆల్ఫా ఫౌండేషన్, హైదరాబాద్ వారి చేత సి.పి. బ్రౌన్ అకాడమీ 2007లో స్థాపించబడిన విషయం మీకు తెలిసే ఉంటుంది. ఈ అకాడమీ ఆశయాలను గురించిన వివరణ పత్రం (బ్రోచర్) మీ సూచన కోసం ఈ లేఖకు జతపరుస్తున్నాం.

తెలుగుభాషా, సాహిత్య విషయాలలో దశాబ్దాల తరబడి కృషి చేసి, విశిష్ట సేవలు అందించిన సాహితీ మూర్తుల ప్రజ్ఞకు గుర్తింపుగా, ప్రతి ఏటా ఒక విశిష్ట సాహితీవేత్తను ఎంపిక చేసి, వారిని **'తెలుగు భారతి'** అను పురస్కారంతో సత్కరించాలని అకాడమీ సంకల్పించింది. 2008వ సంవత్సరంలో ఈ పురస్కారంతో ప్రముఖ భాషావేత్త డా॥ భద్రిరాజు కృష్ణమూర్తి గారిని, 2009వ సంవత్సరంలో ఆచార్య బిరుదురాజు రామరాజుగారిని సత్కరించడం జరిగింది. ఈ పురస్కార విజేతకు

* రూ. 2,50,000 నగదు బహుమతి
* శాలువా
* ప్రశంసా పత్రం, మరియు
* ఒక బంగారు పతకం అందజేయబడినవి.

అదే విధంగా, 2010 సంవత్సరపు **'తెలుగు భారతి'** పురస్కార విజేత ఎంపికను త్వరలో పూర్తి చేసి రాబోవు ఉగాది నాటికి ఒక బహుమతి ప్రదానోత్సవం నిర్వహించాలని మా కోరిక.

ఈ సత్కార్యంలో, లబ్ధ ప్రతిష్ఠులయిన మీ వంటి సాహితీప్రియుల అభిప్రాయం విజేత ఎంపికలో మాకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నాం. మీ దృష్టిలో ఈ పురస్కారానికి అన్ని విధాలా అర్హులైన సాహితీవేత్తల పేర్లను దయచేసి మాకు అందజేయగలిగితే, ఆ సూచనలను పురస్కార విజేతను ఎంపిక చేసేందుకు ఏర్పరచిన నిపుణుల సంఘం ముందు ఎంపిక నిమిత్తం ఉంచడం జరుగుతుంది.

దయచేసి మీ సూచనలను 31-01-2010లోగా, ఈ క్రింది చిరునామాకు పంపవలసిందిగా ప్రార్థన. మీ సౌలభ్యం కోసం మా చిరునామా, స్టాంపులు వున్న కవరును కూడా ఈ లేఖతో పంపుతున్నాం.

ధన్యవాదాలు.

గౌరవాభివందనములతో,

(పి. దినకర రావు)
కన్వీనర్

**గమనిక :** ఈ పురస్కార ప్రదానానికి సంబంధించిన అన్ని విషయాలలోనూ తుది నిర్ణయం పూర్తిగా సి.పి.బ్రౌన్ అకాడమీదే. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు గానీ, వాద ప్రతివాదాలకు గానీ తావులేదు.

**సి.పి. బ్రౌన్ అకాడమీ, ఆల్ఫా ఫౌండేషన్,**
**104, నిర్మల్ టవర్స్, మెగాసిటి నం. 200, ద్వారకాపురి కాలనీ, పంజగుట్ట, హైదరాబాద్ - 500 082.**
Phone No. 040-23423188. email : info@cpbrownacademy.org
Website: www.cpbrownacademy.org

**సి.పి. బ్రౌన్ అకాడమీ, ఆల్ఫా ఫౌండేషన్,**

**104, నిర్మల్ టవర్స్, మెగాసిటి నం. 200, ద్వారకాపురి కాలనీ, పంజగుట్ట, హైదరాబాద్ - 500 082.**

# తెలుగు భారతి పురస్కారం - 2010

## ప్రతిపాదన పత్రం

సూచించిన పేరు: ____________________

చిరునామా ____________________

(ఫోన్ నంబర్ మీ వద్ద ఉన్నట్లయితే) ____________________

వారి భాషా/సాహితీ సేవలో ముఖ్య విశేషాలు: ____________________

ముద్రిత, అముద్రిత గ్రంథాల వివరాలు: ____________________

సంబంధిత ఇతర అంశాలు: ____________________

ప్రతిపాదకుల పేరు :

చిరునామా:

టెలిఫోన్ నం :

(ప్రతిపాదకుల సంతకం)

**గమనిక:** పైన ఇచ్చిన కాగితపు స్థలం సరిపోకపోతే, అదనపు కాగితం/లు వాడవచ్చును.